





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 5 జులై 2025 పేజీలు 8


నగర వైభవాన్ని చాటిచెప్పేలా


# విజయవాడ ఉత్సవ్

**దసరా ఉత్సవాల సమయంలో నిర్వహించేందుకు కసరత్తు : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 04, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఏటా శరన్నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతాయని.. దసరా ఉత్సవాల సమయంలో విజయవాడ నగర వైభవాన్ని చాటి చెప్పేలా.. విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక, కళా వారసత్వాన్ని ప్రతిబింబించేలా విజయవాడ ఉత్సవ్ ఆలోచనకు కార్యరూపమిచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో విజయవాడ ఉత్సవ్‌పై జరిగిన ప్రాథమిక సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని ఉత్సవ నిర్వహణకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై చర్చించారు. నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక వారసత్వ సంపదకు వన్నె తెచ్చేలా, పర్యాటకాన్ని ప్రోత్సహించేలా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. విజ్ఞానం, వినోదాన్ని మేళవించి ఏయే కార్యక్రమాలను నిర్వహిస్తే బాగుంటుందనే దానిపై అభిప్రాయాలు స్వీకరించారు.

మిగతా 2లో...


Krishnalanka P.S...
SI.MANI.KRI 1, +91 85208...
Today
Messages and calls are end-to-end encrypted. Only people in this chat can read, listen to, or share them. Learn more.
~ paideswararao979 +91 99591 42417
Forwarded
మరి మీకు ఎమ్మెల్యే,డిప్యూటీ సీఎం పదవి ఎందుకు రాజీనామా చేసి సినిమాలు చేసుకోండి సార్
BREAKING NEWS
నాకు పోరాటం తప్ప, పరిపాలన అనుభవం లేదు పవన్ కల్యాణ్
TV9 NEWS APP
9:37 pm

డిప్యూటీ సీఎంపై కృష్ణలంక ఎస్‌బి ఎస్ఐ పైడేశ్వరరావు

## సంచలన వ్యాఖ్యలు

- సోషల్ మీడియాలో పవన్‌ను తన స్టైల్‌లో ఏకిపారేసిన ఎస్ఐ
- నాకు పోరాటం తప్ప పరిపాలన అనుభవం లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ పోస్టులు
- పవన్‌ను రాజీనామా చేసి సినిమాలు చేసుకోండంటూ ఎస్‌బి ఎస్ఐ సలహా
- ఎస్‌బి ఎస్ఐ పైడేశ్వరరావు వ్యాఖ్యలతో జన సైనికుల ఆగ్రహం

వివరాలు 2లో...

# కష్టపడి సాధన చేసి..

## జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జీవితంలో ఒక ఉన్నత లక్ష్యం ఎంచుకొని దానికి అనుగుణంగా కష్టపడి సాధన చేసి అక్కడికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిల్లలకు ఉద్బోధించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో ప్రధానమంత్రి కేర్ పథకం కింద కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి గుర్తించిన పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంరక్షకులు సరిగా చూసుకుంటున్నారా లేదా, బాగా చదువుతున్నారా లేదా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఏ రంగంలోనైనా పై స్థాయికి ఎదగాలంటే కష్టపడాలన్నారు. కష్టపడితే ఏమైనా సాధించవచ్చున్నారు. విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని అందులో విజయం దక్కకపోయినా నిరాశ చెందరాదని మరో రూపంలో మంచి భవిష్యత్తు ఉంటుందని భావించి ముందుకు సాగాలన్నారు. చెడు అలవాట్లకు లోను కాకుండా ఒక పని పైన లక్ష్యం నిర్ధారించుకుని అందుకు అనుగుణంగా సాధన చేయాలన్నారు. కొన్నిసార్లు అనుకున్నది అనుకున్నట్లుగా జరగదని చెబుతూ దేవుడు ప్రతి ఒక్కరికి ఏదో ఒక అవకాశం కల్పిస్తారని దాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి,

మిగతా 2లో...



సంక్షేమం, అభివృద్ధి ఒకేసారి అమలు చేయగలిగే

# ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు

- 17వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని
- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ
- ఏడాది ఎన్డీయే కూటమి పాలన పై ప్రజాభిప్రాయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎంపీ
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన

**విజయవాడ మేజర్ న్యూస్ :** వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందటంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఒకేసారి అమలు చేయగలిగిన ఏకైక నాయకుడు సీఎం

2

# డిప్యూటీ సీఎంపై కృష్ణలంక ఎస్‌బి ఎస్‌ఐ పైడేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు

**సోషల్ మీడియాలో పవన్‌ను తన స్టైల్‌లో ఏకిపారేసిన ఎస్ఐ**


**నాకు పోరాటం తప్ప పరిపాలన అనుభవం లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ పోస్టులు**

**పవన్‌ను రాజీనామా చేసి సినిమాలు చేసుకోండంటూ ఎస్‌బి ఎస్ఐ సలహా**

**ఎస్‌బి ఎస్ఐ పైడేశ్వరరావు వ్యాఖ్యలతో జన సైనికుల ఆగ్రహం**

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి అది కూడా ఎస్‌బి ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు కృష్ణలంక ఎస్ బి ఎస్ ఐ పైడేశ్వరరావు. నాకు పోరాటం తప్ప పరిపాలన అనుభవం లేదు అని పవన్ వ్యాఖ్యలు చేసిన నేపధ్యంలో కృష్ణలంక లో ఎస్ బి ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న పైడేశ్వరరావు సోషల్ మీడియాలో తన స్టైల్ లో పవన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.

పరిపాలన అనుభవం లేదన్న వ్యాఖ్యల నేపధ్యంలో ఎస్ ఐ స్పందిస్తూ మరీ మీకు ఎమ్మెల్యే, డిప్యూటీ సిఎం పదవి ఎందుకు రాజీనామా చేసి సినిమాలు చేసుకోండి సార్ అంటూ పవన్ పై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తాజాగా ఎస్ ఐ పోస్ట్ వైరల్ అవుతుంది. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి డిప్యూటీ సిఎం పవన్ పై వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్ చేయడంతో జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో ఎస్ బి ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న పైడేశ్వరరావు పై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత 14 ఏళ్ళుగా ఒకే స్టేషన్ లో పనిచేస్తూ హెడ్ కానిస్టేబుల్ నుంచి తాజాగా ఎస్ బి ఎస్ ఐ గా ఒకే చోట విధులు నిర్వహిస్తూ అక్రమాస్తులు కూడబెట్టాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గతంలో వైసిపి కి అనుకూలంగా పనిచేయడం వలనే హెడ్ కానిస్టేబుల్ నుంచి పదోన్నతి పొంది అదే స్టేషన్ లో 2014 నుంచి పనిచేస్తూ తాజాగా ఎస్ బి ఎస్ గా విధులు నిర్వహించే స్థాయికి వెళ్ళాడంటే గత వైసిపి వాసన ఇంకా పోలేదని జనసేన నేతలు విమర్శిస్తున్నారు. అయితే ఎస్ బి ఎస్ ఐ గా ఉండి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన పైడేశ్వరరావు పై సిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు జనసేన నేతలు.




# కష్టపడి సాధన చేసి..

## జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

శ్వేత విప్లవ పితామహుడు అమూల్ కంపెనీ నిర్వాహకులు వర్గీస్ కురియన్ ఎలా ఉన్నత స్థాయికి చేరుకున్నారో వారి జీవిత విశేషాలను సోదాహరణంగా వివరించారు. చరవాణి తో చాలా జాగ్రత్తగా ఉండాలని అవసరం అయితేనే వాడాలని చాలావరకు దాన్ని దూరంగా ఉంచితేనే జీవితంలో ఎంతో సాధించే అవకాశంతో పాటు చాలా సమయం వృధా కాకుండా ఉంటుందన్నారు. మానసిక వ్యాధి నిపుణుల అధ్యయనంలో చరవాణి వాడటం వలన మన మేదస్సు సరిగా పనిచేయకపోవడం జరుగుతుందన్నారు. చరవాణి వాడటం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని ముఖ్యంగా కళ్ళు దెబ్బ తింటాయన్నారు. యువతీ యువకులు యుక్త వయసులో కొంత ఆకర్షణకు గురై ప్రేమ వ్యవహారాల్లో చిక్కుకుంటారని దానితో విలువైన సమయం వృధా అవుతుందన్నారు. ఆ భావనలను అధిగమిస్తే జీవితంలో విజయం వారి సొంతం అవుతుందన్నారు. ఉద్యోగం వచ్చాక నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చుని అంతవరకు వాటి జోలికి వెళ్లకుండా ఆగాలన్నారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని సందర్భంగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆ పిల్లల కుటుంబ వివరాలను పూర్తిగా తీసుకోవాలని పి4 కార్యక్రమంలో భాగంగా మంచి మార్గదర్శకులకు వారిని అనుసంధానం చేసి వారి మంచి భవిష్యత్తుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆ పిల్లలతో గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి కలెక్టరేట్లోని విసి హాల్లో ఆ పిల్లలు, వారి సంరక్షకులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్. రాణి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయ అధికారి రవికాంత్, ఐసిడిఎస్ డిసిపిఓ ఇంచార్జ్ మధుబాబు, ఎన్ఐసి పిఓ ప్రశాంతి పలువురు సిడిపివోలు పాల్గొన్నారు.

## నగర వైభవాన్ని చాటిచెప్పేలా విజయవాడ ఉత్సవ్

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి మన రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు నగర పర్యటన మధురానుభూతులు మిగిల్చేలా కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తున్నట్లు తెలిపారు. హరిత బెరం పార్కు, పున్నమి ఘాట్, భవానీ ఐలాండ్, పవిత్ర సంగమం, తుమ్మలపల్లి కళాక్షేత్రం తదితర ప్రాంతాల్లో వైవిధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. జానపద కళలను ప్రోత్సహించడంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఫుడ్ ఫెస్టివల్, వాటర్ స్పోర్ట్స్, డ్రోన్ షో, లేజర్ షో, థీమ్ బ్యూటిఫికేషన్ వంటివాటిపై దృష్టిసారిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ సొసైటీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా మెగా ఎగ్జిబిషన్ ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. అందరి సలహాలు సూచనలను పరిగణనలోకి తీసుకొని విజయవాడ ఫెస్ట్ నిర్వహణకు ముందుకెళ్తామని ఎంపీ చిన్ని తెలిపారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ. శిల్ప, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిలో ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట,జూన్ 4, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీరాం చిన్నబాబు పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూకొణిజేటి రోశయ్య రాజకీయాల్లో నైతికతకు నిలువెత్తు ఉదాహరణ. ఆయన పరిపాలనలో సరళత, ఆర్థిక పరిపూర్ణత, ప్రజాపాలనలో వినయశీలత ఎంతో ప్రశంసనీయమైనవి. ఆయన విధానాలు, ప్రజల పట్ల చూపిన అనురాగం ప్రతి ప్రజాప్రతినిధికి ప్రేరణలాయకమైనవి. మనం కూడా ఆయన సాధనలను, విలువలను అనుసరించి ప్రజాసేవలో నిబద్ధత కనబరచాలి" అని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



## పట్టణంలో పర్యటించిన కమిషనర్ జి లోవరాజు

**నందిగామ, జులై 4, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో రోడ్ల పై చెత్త వేస్తే సహించేది లేదు అని మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు తెలిపారు. పట్టణంలోని ప్రధాన వీధులను పలు వార్డులను కమిషనర్ జి.లోవరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. రోడ్ల పై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్న వారిని గుర్తించి వారికి అపరాధ రుసుము విధించాలని సూచించారు. వ్యాపారులను చెత్తను రోడ్ల పై వేయవద్దు అని పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని తెలిపారు. అనంతరం మున్నేటి వద్ద ఎగువ నుండి వస్తున్నా వరద పరిశీలించారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా దర్శి నర్మదకు గోల్డ్ మెడల్

**నందిగామ, జులై 4, మేజర్ న్యూస్:** మండలం ఐతవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు దర్శి నాగమల్లేశ్వరరావు (చంటి) కుమార్తె దర్శి నర్మదా శుక్రవారం నాడు కాకినాడ జేఎన్టీయూలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని జేఎన్టీయూ బీఫార్మసీ టాపర్, గోల్డెమెడలిస్ట్ అయిన దర్శి నర్మదాకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు చంటి, నర్మదాకు అభినందనలు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి ఒకేసారి అమలు చేయగలిగే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు


(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మూడో రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ తూర్పు నియోజకవర్గం 17 డివిజన్ రాణిగారితోటలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తోపాటు స్థానిక నేతలతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారన్నారు. ఐదేళ్ళ వైసిపి విధ్వంస పాలన నుండి కూటమి ప్రభుత్వం వచ్చాక వికాసం వైపు ఏపీ పయనిస్తుందన్నారు. ఈ ఏడాదిగా రాష్ట్రంలో చేసిన మేలు, చేయబోయే పనులు ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్నా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందన్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని...అధికారం లో వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే వుంటున్నామన్నారుగత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు



అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో మహిళలకు ఆర్థికంగా ఉపయోగకరంగా వుందన్నారు. తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లివందనం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మందికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయలు ఆటో డ్రైవర్లకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులకు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పీ 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈ నెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తారీఖు నాలుగు వేల రూపాయలు పెన్షన్ పేద ప్రజలకు క్రమం తప్పకుండా అందిస్తున్నారు. ఒకవేళ ఒకటో తేదీ ఆదివారం వస్తే...ముందురోజే పెన్షన్ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. పెన్షన్ తో పాటు అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. తల్లివందనం పథకం ద్వారా లబ్ది పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేయటంతోపాటు సీఎం చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై నమ్మకం రెట్టింపు అయిందన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లలా సమర్థవంతంగా తీసుకువెళ్లి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షుడు రాయి రంగమ్మ, 18వ డివిజన్ అధ్యక్షుడు వేముల దుర్గారావు, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్.ఫైజాన్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, బూత్ కన్వీనర్లు మొకర రమణ, పుట్టా రమణ, బాషా, భద్ర, జానీ, రమణయ్య, మొకర రంగా మహాలక్ష్మీ, మహేష్, మార్కండేయులు, మైలమూరి పీరుబాబు తదితరులు పాల్గొన్నారు..

# ఐటీఐ విద్యార్థులకు నైపుణ్యం గల శిక్షణ అందించండి



**విజయవాడ బ్యూరో, జులై 04, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన జిల్లాల్లో ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని.. ఐటీఐ ఉద్యోగులు, సిబ్బంది సమర్థవంతమైన సేవలందించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఐ, డి ఎల్ టి సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీలో గల శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్ లో సంఘ అధ్యక్షులు పుట్టగుంట రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 84 ఐటీఐ, డీఎల్‌టీసీలలో వేలాది మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. 700 మందికిపైగా అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఐటీఐ కళాశాలల్లో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశం పొందేలా నైపుణ్యంగల శిక్షణను అందించాల్సిన అవసరముందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక పరిశ్రమలను ప్రోత్సహించనున్న నేపథ్యంలో ఉద్యోగావకాశాలు మెండుగా లభించే అవకాశముందన్నారు. విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణ అందించడంలో కళాశాలల మధ్య పోటీతత్వం పెరగాలని.. అప్పుడే నైపుణ్యవంతులైన విద్యార్థులను జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అందించగలుగుతామన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగుల మధ్య స్నేహపూర్వకమయిన వాతావరణం నెలకొందని..ఈ పరిస్థితుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని.. దశల వారీగా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్నారు. ఐటీఐ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. త్వరలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తిరువూరులో ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఐటీఐలకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని.. వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్‌జీవో అసోసియేషన్ అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నూతన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడం జరిగిందని.. ఉద్యోగుల మనోభావాలు, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టేలా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని ఉద్యోగులు కోరేది డిమాండ్లు పరిష్కరించమని కాదని.. ప్రభుత్వం వద్ద దాచుకున్న ఉద్యోగుల సొమ్మును చెల్లించమని మాత్రమే అడుగుతున్నామన్నారు. అదేవిధంగా కరవు భత్యం అనేది ధరల స్థిరీకరణబట్టి ప్రభుత్వాలు చెల్లించాల్సి ఉంటుందని.. సకాలంలో ప్రభుత్వం డీఏ చెల్లించాల్సి ఉంటుందని.. ఇప్పటికి నాలుగు విడతల డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని కనీసం రెండు డీఏలు అయినా ప్రభుత్వం ప్రకటించి ఉద్యోగులను ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారని.. ఆ సమావేశంలో ఉద్యోగుల డిమాండ్లతో పాటు ఐటీఐ ఉద్యోగులకు సంబంధించి పదోన్నతులు, కాంట్రాక్టు ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం, జోన్ 1, జోన్ 2లో కొత్త ఐటీఐ కళాశాలలు నెలకొల్పాలని, ఉద్యోగుల మెడికల్ పెండింగ్ బిల్స్ చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఏటీవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రాక్టికల్ మెటీరియల్‌కు బడ్జెట్ కేటాయించాలని, ఐటీఐ సూపరింటెండెంట్, ఎంప్లాయ్‌మెంట్ జేఈవో పోస్టుల్లో నెలకొన్న అసమానతలను తొలగించాలన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.

అనంతరం ఇటీవల జేఏసీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎ.విద్యాసాగర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన డీవీ రమణలను.. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ జాయింట్ డైరెక్టర్ జి.బాలసుబ్రహ్మణ్యం, ఏపీ గవర్నమెంట్ ఐటీఐ, డీఎల్‌టీసీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రత్నరాజు, కోశాధికారి కేఎస్ శ్రీనివాసరావు, ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు డీఎస్ఎన్ రెడ్డి, వీవీ ప్రసాద్, పి.రమేష్, సిటీ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, రాష్ట్రంలోని వివిధ ఐటీఐ కళాశాలలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయితీలోని గణపాబత్తుల కానూరు గ్రామం లోని కొత్త ఇండ్లలో పంట కాలువకి 5 లక్షల రూపాయిల 15 ఫైనాన్స్ నిధులతో మంజూరు అయినట్టువంటి ట్రాక్టర్, పశువులు వెళ్ళుటకు ర్యాంప్, మహిళలు బట్టలు ఉతుకుట కొరకు మెట్లు మొదలగు పనులకి కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి,పనులు ప్రారంభించారు. ఆనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 15 ఫైనాన్స్ నిధులు ప్రతి పంచాయితీకి విడులచేసిందని, గత ప్రభుత్వం 14,15 ఫైనాన్స్ నిదులని విడుదల చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, చెక్క ఏడుకొండలు, బొమ్మిడి పెద ఏడుకొండలు,పీత రాము,బొలిశెట్టి నాని, వంక కాశీ, జొన్నల నాగమల్లేశ్వరి రావు,సిద్దిరెడ్డి పాండురంగారావు, జొన్నల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం

సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!




అమరావతి, జులై 4, మేజర్ న్యూస్ : ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుం టుంది దుర్గ(సాంద్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరం జీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేం దుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్ని తప్పకుండా చూడండి! కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి!




## దక్షిణ భారతదేశంలో టొయోటా సర్వీస్ క్యాంపెయిన్

**గుంటూరు మేజర్ న్యూస్ :** సర్వీస్, టైర్లు, ఉపకరణాలు, మరిన్నింటిపై అద్భుతమైన ఆఫర్‌లతో టొయోటా తమ 'అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను తీసుకురావటం ద్వారా మరింత విలువను జోడిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వర్షాలకు మీ వాహనాన్ని సిద్ధం చేయడం, ఇంటీరియర్‌లను రిఫ్రెష్ చేయడం, టైర్, బ్యాటరీ తనిఖీలతో సజావుగా ప్రయాణించేలా చూసుకోవడం ద్వారా మిమ్మల్ని ఈ వర్షాకాలంలో రోడ్డుపై సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించటానికి తోడ్పడుతుంది. టైర్, బ్యాటరీ పరీక్షతో 20-పాయింట్ల ఉచిత వాహన తనిఖీ, లేబర్ ఛార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీపై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్‌షీల్డ్ పాలిష్, హెడ్‌ల్యాంప్ పునరుద్ధరణ, వాసన తటస్థీకరణను ఈ క్యాంపెయిన్ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్యమానత, పరిశుభ్రత, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది, టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్‌లు లభిస్తాయి. ఈ కార్యక్రమం దక్షిణ భారతదేశంలో ఈ నెలాఖరు వరకు కొనసాగుతుంది.

## ఒప్పో ఇండియా నుంచి రెనో14 సిరీస్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఒప్పో ఇండియా రెనో14 సిరీస్‌ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు, శక్తి, ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. రెనో14, రెనో14 ప్రోతో, ఒప్పో వినియోగదారులు తమ జీవితాలను ఎలా సంగ్రహించాలో, సవరించాలో, పంచుకోవాలో మారుస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు లాస్‌లెస్ 3.5 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ప్లస్ 120 ఎక్స్ వరకు డిజిటల్ జూమ్, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు, నీటి నిరోధక మన్నికను ప్రతి జీవనశైలికి అనుగుణంగా శక్తివంతమైన ఆల్-రౌండర్‌గా అనుసంధానిస్తాయి. వినియోగదారులు మొదటి అమ్మకాల కాలంలో రూ. 34,200 నుండి ప్రారంభమయ్యే రెనో14 సిరీస్‌ను నికర ప్రభావవంతమైన ధరగా పొందవచ్చు.

## కాలిఫోర్నియా బాదంతో చర్మాన్ని పోషించుకోండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం, ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం, "చర్మ ఆరోగ్యం లేకుండా ఆరోగ్యం లేదు" అనే నేపథ్యంతో నిర్వహించబడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంలో చర్మం యొక్క ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది. ఇప్పుడు బాహ్య చర్మ సంరక్షణ చర్యలకు మించి చర్మ ఆరోగ్యం ఉంది. ఇది లోపలి నుండి, మన రోజువారీ ఆహార ఎంపికలతో ప్రారంభమవుతుంది. చర్మానికి అనుకూలమైన ఆహారాలతో సహా విటమిన్ ఈ, ఆరోగ్యకరమైన కొవ్వులతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదం వంటి ఆహారాలు చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతో పాటుగా, ఉత్తమంగా కనిపించడానికి, అనుభూతి చెందడానికి సహాయపడతాయి. కాలిఫోర్నియా బాదం 15 ముఖ్యమైన పోషకాల యొక్క శక్తి కేంద్రం. వీటిలో చాలా వరకు చర్మ కాంతి, రంగును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## విశ్వనాథపల్లిలో శ్రీ అద్దంకి నాంచారమ్మకి ఘనంగా సారె





**కోడూరు మేజర్ న్యూస్ :** విశ్వనాథపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ వారి దేవస్థానంలో శుక్రవారం విశ్వనాథపల్లి గ్రామస్తులు నాయి బ్రాహ్మణులు అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆలయంలో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు ఆలయ ఈ ఓ యు. జయశ్రీ అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు భక్తులు వందల సంఖ్యలో అమ్మవారికి సారి సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న వృద్ధుని పట్ల స్పందించిన కలెక్టర్ బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నందివాడ మండలం పుట్టగుంట గ్రామానికి చెందిన వృద్ధులు గొన్నూరు సత్యనారాయణ రెడ్డి తన దివ్యాంగురాలైన కుమార్తె ఝాన్సీ లక్ష్మి సహాయంతో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మీకోసం సమావేశ మందిరం వద్ద కలుసుకొని తనపై తన కుమారుడు కాశి విశ్వనాథ వరప్రసాద్ రెడ్డి దాడి చేశారని, తనను ఇంటి నుంచి గెంటేశాడని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నందివాడ మండల తహసిల్దార్ గురుమూర్తిని, బాధిత సత్యనారాయణ రెడ్డి కుమారుడు విశ్వనాథ వరప్రసాద్ రెడ్డిని కూడా మచిలీపట్నం కలెక్టరేట్ కు పిలిపించారు. భవిష్యత్తులో అతను తన తండ్రి పై మరల దాడి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. అంతేకాకుండా అతని తండ్రి సంరక్షణ బాధ్యత అతనిదేనని, ఆయన బాగోగులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బాధిత వృద్ధునిపై ప్రత్యేక దృష్టి సారించి మరలా అలాంటివి జరగకుండా చూడాలని సంబంధిత తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.

## వీరత్వం, త్యాగం, దేశభక్తి అని చెప్పగానే గుర్తుకు వచ్చేది అల్లూరి సీతారామరాజు



**జగ్గయ్యపేట, జులై 4,మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్ నకిరేకంటి వెంకట్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్, పి ఎం ఎస్ ఆర్ బాబ్జి, గాలం శ్రీను, గింజుపల్లి కృష్ణ షేక్ అక్బర్, షేక్ ఖాసిం, గుమ్మ వెంకటేష్, మాతంగి దావీదు, మద్దుల ఉమా, పాటిబండ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు మహిళలకు అందించడంలో ఆర్పీలు కీలకంగా పని చేయాలి : ఎమ్మెల్యే కాగిత



**పెడన, మేజర్ న్యూస్:** డ్వాక్రా మహిళలకు ప్రభుత్వ పథకాలను అందించడంలో మెప్మా అధికారులు ఆర్పీలు కీలకంగా పని చేయాలని ప్రతి మహిళకు వివరించి చెప్పాలని ప్రతిఒక్క మహిళలకు ఉత్తమ సేవలు అందించటమే ఆర్పీల పని అని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు తన పార్టీ కార్యాలయంలో ఆర్పీలకు ట్యాబులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ అర్హత ఉండి ఆన్లైన్లో నేమ్ నమోదు కాబడిన మొత్తం 22 మంది ఆర్పీలకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ట్యాబు ఖరీదు 25 వేలు రూపాయలు ట్యాబు పౌచు చార్జర్ ఇచ్చామన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వ పథకాలను పూర్తిగా వివరిస్తూ ప్రతి మహిళకు ఉత్తమ సేవలు ప్రతి ఆర్పి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎమ్ ఎమ్ ఆనంద్ బాబు సిఓ లు డేటా ఎంట్రీ ఆపరేటర్ సమాఖ్య ఆర్పీలు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకే సుపరిపాలన తొలి అడుగు


**పెడన మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారం కొరకే కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిందని ఈ కార్యక్రమం వల్ల నియోజకవర్గంలో ప్రతి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో గల తొమ్మిదవ వార్డులో మొగ్గయ్య కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా కాగిత కృష్ణప్రసాద్ స్థానిక ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న కరెంట్ సరఫరా సమస్యను త్వరలోనే పరిష్కారం కానుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమ్మగంటి వెంకటేశ్వరరావు( బాబు ) ఇన్చార్జి తాసిల్దార్ కే అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి, పింగళి వెంకయ్య చిరస్మరణీయులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు.శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్లో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, వారు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి, బ్రిటిష్ వారి దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మహాయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని కీర్తించారు.భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రు వాసి కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఆయన మహాత్మా గాంధీతో కలిసి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయులన్నారు. వందేమాతరం, హోం రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ముఖ్యమైన ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారన్నారు. ఆయన బందరులోని జాతీయ కళాశాలలో అధ్యాపకులుగా పని చేశారని, నిరాడంబరమైన నిస్వార్థమైన జీవితం గడిపారని జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవని కొనియాడారు. నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే అందుకు ఇరువురు మహనీయుల త్యాగ ఫలితమేనని, వారి జయంతి, వర్ధంతుల సందర్భంగా వారి జీవిత విశేషాలను తెలుసుకొని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధన సంస్థ మిషన్ పరిశోధక విద్యార్థిగా జాహ్నవి



**జగ్గయ్యపేట, జూలై 4, మేజర్ న్యూస్:** బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కు విచ్చేసిన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన జాహ్నవి అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మిషన్లో పరిశోధక విద్యార్థిగా ఎంపిక కావడం గర్వకారణమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జాహ్నవి సాధన పాలకొల్లు మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్రానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో జాహ్నవి చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకం. ఇలాంటి ప్రతిభావంతులు రాష్ట్రానికి ఒక విలువైన సంపద. జాహ్నవి మరిన్ని విజయాలు సాధించి, దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపేలా పరిశోధనల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఇలాంటి ప్రతిభావంత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. యువతకు సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్లో ఆసక్తి పెంచేలా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా జాహ్నవి ఆ స్థాయికి రావటానికి కష్టపడిన విధానాన్ని విద్యార్థినిలకు తెలియపరిచారు.ఎమ్మెల్యే జాహ్నవిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, గురుకుల పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## దోకిపర్రు పంచాయతీని సందర్శించిన గుడివాడ డీఎల్పీఓ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** దోకిపర్రు పంచాయతీని గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి జి. సంపత్ కుమార్ శుక్రవారం సందర్శించి, పలు విషయాలు పరిశీలించారు. డిప్యూటీ ఎంపిడిఓ (ఇన్ఛార్జ ఈఓపిఆర్డీ) దోకిపర్రు పంచాయతీ ఇన్ఛార్జ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, సిబ్బందితో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి చెత్త సేకరణలో గృహిణులు, సేకరణ సిబ్బంది తీరును పరిశీలించిన డీఎల్పీఓ సంపత్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించి కంపోస్టు, ఎరువు తయారీ నిమిత్తం, నిర్వహణాపరమైన అంశాలపై కార్యదర్శి, సిబ్బందికి డీఎల్పీఓ పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింహారావు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి : మాజీ మంత్రి ఉమా




**నందిగామ, జులై 4, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని వీరులపాడు మండలం చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాల కంది రైతులు ఎదుర్కొన్న కందుల కొనుగోలు సమస్యకు మాజీ ఇరిగేషన్ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు సత్వర చర్యలతో పరిష్కారం లభించింది. ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,500/- క్వింటాల్కు లభించాల్సిన కందులను, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆగిపోవడంతో రైతులు దళారులకు రూ. 6,000/- కే అమ్మవలసి వచ్చింది, దీని వల్ల బస్తాకు రూ. 1,500/- నష్టం చవిచూసే దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో 200 టన్నుల కందులు కొనుగోలు కాకుండా ఉండటంతో, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ఈ నష్టం సుమారు 3 కోట్ల రూపాయలకు చేరుకునే ప్రమాదం ఉండగా, రైతులు తమ కందుల బస్తాలతో దేవినేని ఉమా కార్యాలయానికి చేరుకొని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కందులు అమ్మకపోతే తదుపరి పంట సాగు అసాధ్యమని వాపోయారు.ఈ సమస్యను సీరియస్గా స్వీకరించిన దేవినేని ఉమా, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు నష్టపోకూడదనే సంకల్పాన్ని గొప్పగా వివరించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని మా నిర్ణయం అన్నారు. 200 టన్నుల కందులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి అధికారులు, మిల్లర్లు, కంది వ్యాపారులతో చర్చలు జరిపాము. రైతులను ఆదుకోవడమే మా కర్తవ్యం," అని ఉమా స్పష్టం చేశారు. ఆయన సంబంధిత మిల్లర్లు, వ్యాపారులతో చర్చించి, 200 టన్నుల కందులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయించడంలో కీలక పాత్ర పోషించారు, దీనితో రైతులు 3 కోట్ల రూపాయల నష్టం నుండి రక్షించబడ్డారు.ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవినేని ఉమాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. "మా కందులను సరైన ధరకు అమ్ముకోగలుగుతున్నాము. ఇది మాకు ఆర్థిక భరోసాను, తదుపరి పంట సాగుకు మార్గం సుగమం చేసింది. ఉమా చొరవ, చంద్రబాబు రైతు సంక్షేమ నిర్ణయాలకు మేము రుణపడి ఉంటాము," అని ఓ రైతు ఆనందం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అడుగడుగునా పనిచేస్తుందని, చంద్రబాబు రైతు పక్షపాత విధానాలు, సుపరిపాలన ద్వారా ప్రతి రైతు ఆర్థికంగా బలోపేతం కావాలని మా లక్ష్యం అని ఈ సమస్య పరిష్కారం దానికి ఒక నిదర్శనం," అని ఉద్ఘాటించారు. ఆయన చంద్రబాబు నిర్ణయాలను సాకారం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరం పరిష్కరించడంలో తన నిబద్ధతను చాటారు.సోషల్ మీడియాలో ఈ చర్య విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. ఒక ఎక్స్ పోస్ట్లో, "దేవినేని ఉమా చొరవ, చంద్రబాబు రైతు సంక్షేమ విధానాలు రైతులకు ఆర్థిక భరోసాను అందించాయి. కూటమి ప్రభుత్వం నిజంగా రైతుల పక్షపాతి!" అని కొనియాడారు. ఈ సంఘటన నందిగామ నియోజకవర్గంలో రైతులకు ఊరటనిచ్చింది, కూటమి ప్రభుత్వం యొక్క రైతు సంక్షేమ నిబద్ధతను, దేవినేని ఉమా యొక్క సమర్థవంతమైన నాయకత్వాన్ని మరోసారి రుజువు చేసింది.

# వేదాద్రి ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలి



**జగ్గయ్యపేట జులై 4 మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ)ని బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలంతా సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ధోనేపూడి శంకర్ సూచించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం ద్వితీయ మహాసభ స్థానిక డిపో సెంటర్లో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు పొన్నం నరసింహారావు ఆవిష్కరించారు. సభా కార్యక్రమం ప్రారంభంలో ఇటీవల దివంగతలైన కామ్రేడ్లకు సంతాపాన్ని ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాట్ని. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో జగ్గయ్యపేట నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులుగాకామ్రేడ్. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించటం సిపిఐ పార్టీకి గర్వకారణం అన్నారు 45 సంవత్సరాల తర్వాత జగ్గయ్యపేటలో ఆగస్టు ఒకటి రెండు తేదీలలో ఎన్టీఆర్ జిల్లా మహాసభలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాల మెడలు వంచి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కూడా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశారని, సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి ఇదేమిటని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దుర్మార్గపు ఆలోచన వల్లనే దేశంలోని ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు గతంలో వైసిపి ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేస్తానని చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం కూడా కేవలం అమరావతిపై దృష్టి పెట్టిందే తప్ప ప్రజల సంక్షేమం కోసం పాటుపడటం లేదన్నారు. జాతి సమగ్రత సమైక్యత కోసం పాటుపడకుండా మోడీ చేతిలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు కీలుబొమ్మలుగా మారారని ఆరోపించారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టిందని చెప్పిన మంత్రి లోకేష్ నేడు అవే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం అన్యాయం అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలను కూడా పెంచి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజల్లో నుండి మద్దతు అవసరమన్నారు. చంద్రబాబు పవనులు ప్రజలపై పెనుబారం మోపుతున్నారని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా ఇసుక, మట్టి, రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని దానిపై త్వరలోనే ఒక కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జగ్గయ్యపేట పట్టణంలో దీర్ఘకాలంగా నె లకొని ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ కారిడార్ ప్యాసింజర్ రైల్వే స్టేషన్ డంపింగ్ యార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయల సున్నపురాయి గనులు ఉన్నప్పటికీ అవి ధనవంతులకు ఉపయోగపడతామని తప్ప పేదలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదన్నారు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో నెలకొల్పిన సిమెంట్ పరిశ్రమలు కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై యాజమాన్యాలు దృష్టి పెట్టాలని సూచించారు అపారమైన టెక్నాలజీ మన సొంతమని రాష్ట్రంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ మన ప్రభుత్వాలు వాటిని సరిగా వినియోగించుకోవడంలేదని అన్నారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జగ్గయ్యపేటలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభల సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో వేలాదిమంది ప్రజలు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మం, పొన్నం నరసింహారావు, నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు,ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, విజయవాడ నగర పార్టీ ఉపాధ్యక్షులు లంక దుర్గారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సోనా రాజు, పెనుగంచిప్రోలు మండల సీనియర్ నాయకులు పద్మాల వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట నియోజకవర్గం కార్యదర్శి అంబాజీ శివాజీ,పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాస రావు, నియోజకవర్గం సహాయ కార్యదర్శి కనకపుడి బాబురావు, ఏఐటియుసి జిల్లా నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్, సహాయ కార్యదర్శి రమేష్ బాబు, మహమ్మద్ అసుదుల్లా, చల్లాల శివాజీ, మెటికల శ్రీనివాసరావు, షేక్ కరీం, వెంకట్ నారాయణ, మస్తాన్,వాసు, ఆదామ్, న్యాయవాది బుద్దారపు వెంకట్రావు,మహిళా సంఘం నాయకులు ఆదెమ్మ, రాణి, అరుణ, శాంతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి



**పెదపారుపూడి జులై 4 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని గురువిందగుంట, మహేశ్వరపురం, గొల్లవానిగూడెం గ్రామాలలో జరిగిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలములోనే తమ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అర్హులందరికీ అందిస్తున్నారని అందుకే స్థానిక శాసనసభ్యులకు ఘనస్వాగతం పలికినట్లు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని, వారి అవసరాలను తన అవసరాలుగా గుర్తించి ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తానన్నారు. అలాగే గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు తగిన ప్రాధాన్యం ఇచ్చి వాటిని అభివృద్ధి పరచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న గ్రామ కమిటీలు, బూత్ కన్వీనర్ల, క్లస్టర్ కన్వీనర్లు, మండల కమిటీ నాయకులు ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అలాగే గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను, రానున్న కాలంలో చేపట్టనున్న పథకాల వివరాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నందిగామ, జులై 4, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, సుపరిపాలనలో తొలి అడుగు ఇంటి ఇంటికి కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపుమేరకు మూడవరోజు రాఘవపురం గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు వీరంకి వీరాస్వామిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులతో కలిసి వీరాస్వామిన్ ప్రజలతో మమేకమై, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. “సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం,” అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి గడపగడపకు వెళ్లి వివరించారు. పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శివయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సజ్జ అజయ్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెసరమల్లి సుబ్రహ్మణ్యం,పెసరమల్లి యేసు, అత్తులురిలక్ష్మణ,కోటారామయ్య, ధర్నానాగేశ్వరావు, పొన్నపోల సాయి, కొండా నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత పొందని రైతులు సేవా కేంద్రాల్లో సంప్రదించండి

**పమిడిముక్కల జూన్ 4 మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత సాధించని రైతులు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని పమిడిముక్కల మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి కోరారు. రైతు సేవా కేంద్రంలో అర్జీ అందిస్తే అక్కడ సిబ్బంది పోర్టల్లో నమోదు చేస్తారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఇప్పటికే అర్హుల ఎంపిక పూర్తయిందని, వారి వివరాలను పోర్టల్ లో ఉంచారని తెలిపారు. రైతులు ఆధార్ నంబరు నమోదు చేసి అర్హులో కాదో తెలుసుకోవచ్చునని, అనర్హులైతే.. 155251 నంబరుకు ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని గణేష్ రెడ్డి తెలిపారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**పమిడిముక్కల జులై 4 మేజర్ న్యూస్ :** జులై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఓ.గంగాధర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో ప్రధానంగా కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికుల మీద, వారి జీవనోపాధి దెబ్బతీసే కార్మిక వ్యతిరేక విధానాలకు ను ఖండించాలని కోరారు. ప్రధానంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధానాలను తిప్పి కొట్టాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ మరోపక్క కార్మిక హక్కులపై దాడి చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, స్కీం వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వాలని తదితర సమస్యలపై జరుగు దేశవ్యాప్త సమ్మెకు ఉద్యోగులు, కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఖాన్ శంషాద్ అలీ నజీర్ మహమ్మద్, ఆశా వర్కర్స్ యూనియన్ హేమలత, కోకిల, నారాయణమ్మ, మధ్యాహ్నం భోజన పథకం నాయకులు ఎం విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గోపువానిపాలెం లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**పమిడిముక్కల జూలై 4 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో జరిగిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లు ప్రతి బూత్ లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మచిలీపట్నం పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి మైనేని ఇందిర లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి పోరాట పటిమ స్ఫూర్తిదాయకం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ నేటి తరానికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటీషు పాలనలో తెల్ల దొరలు గిరిజనుల శరీరకంగా మానసికంగా హింసిస్తూ వారి శ్రమను, అటవి సంపదను దోచుకుని అటవిక పరిపాలన సాగిస్తున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు ప్రాణాలను సైత్యం పణంగా పెట్టి బ్రిటీషు అధికారులకు ఎదురునిలిచి పోరాడిన తీరును నేటి తరం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. మన్యం ప్రజలలో చ్కెతన్యం, తీసుకువచ్చి స్వేచ్ఛావాయువులు పీల్చుకునేలా బ్రిటీషు వారిపై ఆయన చేసిన పోరాటం, త్యాగం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి మార్గంలో పైనిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు ప్రజల్లో చ్కెతన్యం నింపి, వారికి ధ్కెర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.

సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్. శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి డి.ఎంఎఫ్ విజయకుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్. వి. మోహన్‌రావు, డివిజనల్ పిఆర్‌వో కె. రవి కలెక్టర్టెట్ సిబ్బంది ఉన్నారు.

# తెలుగు వారి గుండెచప్పుడు పింగళి వెంకయ్య

## ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 63వ వర్ధంతి కార్యక్రమం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల పింగళి వెంకయ్య విగ్రహం వద్ద వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ,స్టార్ కాలేజిల కరస్పాండెంట్ పి. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో పుట్టిన పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించి కృష్ణాజిల్లా యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా పింగళి జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన జాతీయ నాయకులను అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీ పిలుపుమేరకు జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే నేడు స్వేచ్ఛ వాయువులతో ఉన్నామని కొనకళ్ళ అన్నరు.ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేటి తరానికి అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. జాతీయ పతాకాన్ని రూపొందించి భారతీయులందరికీ గుర్తింపు తీసుకువచ్చిన పింగళి వెంకయ్య జయంతి వర్ధంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని బాలాజీ కోరారు. పింగళి వెంకయ్య జీవిత చరిత్ర తెలియజేసే శిలాఫలకాన్ని కొనకళ్ళ ఆవిష్కరించారు. ఆ శిలాఫలకాన్ని విగ్రహ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ కాలేజీ కరస్పాండెంట్ పీ. శ్రీరామ్ డైరెక్టర్ స్వామి వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లి వసంతరావు సభ్యులు, డి జగ్గారావు,పి శైలేష్, శరత్ బాబు కే. రమాదేవి, స్టార్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. వెంగళ వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# కృష్ణాజిల్లా ముద్దుబిడ్డ తెలుగుజాతి ఆణిముత్యం పింగళి వెంకయ్య



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పింగళి వెంకయ్య 63వ వర్ధంతినిపురస్కరించుకుని జాతీయ పతాక రూపశిల్పి చిలకలపూడి పోలీస్ స్టేషన్ ప్రక్కగా ఏర్పాటుచేసినపింగళి వెంకయ్య విగ్రహనికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో పుట్టిన పింగళి వెంకయ్య దేశ స్వాతంత్ర సగ్రామంలో వారు చేసిన పోరాటాలు త్యాగాలు మరు లేనివని జాతిపిత గాంధీ మహాత్ముని ఆదేశాల మేరకు భారతదేశానికి మువ్వన్నెల జెండాను రూపొందించి అందరి మన్ననలు పొందిన తెలుగువాడు పింగళి వెంకయ్య కావడం తెలుగు వారందరికీ గర్వకారణం అనిపేర్కొన్నారు. ప్రపంచ దేశాల జాతీయ జెండాల కన్నా భారత దేశ జాతీయ జెండా మిన్న అంటూ ఉత్తమ జాతీయ జెండాగా యునెస్కో ప్రకటించడం తెలుగు వారందరూ హర్షించదగ్గ విషయం అన్నారు. పింగళి వెంకయ్య తెలుగు వారందరికీ ఆదర్శప్రాయులని పింగళి వెంకయ్య జీవిత విశేషాలను పాఠ్యాంశాలలో చేర్చి భావిభారత పౌరులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామకృష్ణ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి నాగఛాయాదేవి,గడ్డం రాజు,తిరుమలశెట్టిరాజు, ఊచా చంటి,ఎడుంబాకుల వాసు, కూనపురెడ్డి ప్రసాద్, శాయనశివయ్య ఈవనమణిబాబు, వైసాయి కృష్ణ, పినిశెట్టివేణు,మంత్రి పృధ్వి వడ్డీ సాయి,ఉడుముల బుజ్జి, సంకులనాని, ఏరువ శ్రీనివాస్,వడ్డీ చిరంజీవి,తోటరాజేష్,కొల్ల పల్లిగణేశ్,చలమలశెట్టి శ్రీనివాస్, చిల్లంకుర్తి పిచ్చేశ్వరరావు, కొక్కు లక్ష్మణ, చలమలశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పింగళి వెంకయ్య, అల్లూరిలకు ఎమ్మెల్యే ఘన నివాళి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నేటి యువత జాతీయ నాయకుల నుంచి స్ఫూర్తి పొందాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గాంధీ క్షేత్రంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా వెంకయ్య విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మోపిదేవి మం డల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, పార్టీ అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, కూటమి నాయకులు ఘంటసాల రాజ మోహనరావు (కన్నయ్య), ముద్దినేని చంద్రరావు, యలవర్తి నాగ మునేశ్వ రరావు (చిన్నా), భూపతి అశోక్, గరికపాటి శ్రీనివాసరావు, కొట్టే విజయ్, అద్దంకి పాండురంగారావు, గుగ్గిలం శ్యాంకుమార్, జరుగు పోతురాజు, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు ప్రదర్శించిన ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద, శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయ నకు శ్రద్ధాంజలి ఘటించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని, అతని ధైర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయని, అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్న కుమార్, పర్యవేక్షణ ఇంజినీర్ పి. సత్యనారాయణ, అకౌంట్ ఆఫీసర్ బి సత్యనారాయణ మూర్తి, ఇతర విఎంసి సిబ్బంది, పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

## ఆసియన్ పెయింట్స్ పై దర్యాప్తుకు ఆదేశం

**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలోని అతిపెద్ద పెయింట్స్ తయారీదారు ఆసియన్ పెయింట్స్‌పై దర్యాప్తుని ఆదేశించింది. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్య తీసుకున్నారు. డెకరేటివ్ పెయింట్స్ విభాగంలో ఆసియన్ పెయింట్స్ తమ ఆధిక్యతను దుర్వినియోగం చేసిందని గ్రాసిమ్ ఆరోపించింది. డీలర్లకు డిస్కౌంట్లు, విదేశీ ప్రయాణాల వంటి ప్రోత్సాహకాలను ఇస్తూ ఇతర బ్రాండ్లను విక్రయించకుండా ఒప్పందాలు చేయిస్తున్నారని, బిర్లా ఉత్పత్తులను విక్రయించే డీలర్లకు టార్గెట్లు పెంచినట్టు ఆరోపించారు. గ్రాసిమ్ కంపెనీతో వ్యవహరించకుండా కొందరు భూస్వాములు, ట్రాన్స్‌పోర్టర్లు, సి అండ్ ఎఫ్ ఏజెంట్లను బెదిరించినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై ప్రాథమిక పరిశీలన తర్వాత, 90 రోజుల్లోపు నివేదిక సమర్పించాలంటూ సిసిఐ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశించింది.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999